RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 128 పేజీలు : 6 శుక్రవారం 23 మే 2025

## మై డియర్ డాడీ..

### కేసీఆర్‌ను ప్రశ్నిస్తూ కవిత సంచలన లేఖ



మన సాక్షి గొంతుక డెస్క్ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ప్రశ్నిస్తూ ఆమె కూతురు, ఎమ్మెల్సీ కవిత రాసిన లేఖ చర్చనీయాంశంగా మారింది. కొన్ని పాజిటివ్ విషయాలు చెబుతూనే పలు నెగిటివ్ అంశాలను కేసీఆర్ దృష్టికి తీసుకొచ్చారు కవిత.పార్టీ లీడర్స్‌కి యాక్సెస్ ఇవ్వడం లేదని పేర్కొన్న కవిత.. వరంగల్ సభ స్పీచ్‌లో మరింత పంచ్ ఉండాల్సిందని లేఖలో ప్రస్తావించారు. తెలంగాణ తల్లి విగ్రహం, గీతం గురించి మాట్లాడతారని అంతా అనుకున్నారని.. కానీ అలా జరగలేదన్నారు. ఉర్దూలో ఎందుకు మాట్లాడలేదని.. వక్ఫ్ బిల్లు మీద కేసీఆర్ మాట్లాడతారని జనం భావించారని లేఖలో పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశాన్ని విస్మరించారని.. ఎస్సీ వర్గీకరణ అంశాన్ని సభలో ప్రస్తావించలేదని కవిత వివరించారు. వరంగల్ సభ ఏర్పాట్ల బాధ్యతలను పాత ఇన్‌ఛార్జ్‌లకే అప్పగించారని.. స్థానిక సంస్థల బీ ఫామ్‌లు మళ్లీ మా దగ్గరకే వస్తాయని పాత ఇన్‌ఛార్జ్‌లు చెప్పుకుంటున్నారని కవిత లేఖలో ప్రస్తావించారు. ధూమ్ ధాం కళాకారులు కార్యకర్తలను ఆకట్టుకోలేకపోయారని తెలిపారు.

## భారత్‌ను ఎప్పటికి తలదించుకోనివ్వను

మన సాక్షి గొంతుక డెస్క్ సిందూర్ పట్ల దేశ ప్రజలంతా గర్వపడుతున్నారని....ఇకపై పాకిస్తాన్ కుట్రలు నడవవు అని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ఇకపై ఉగ్రవాద దాడి జరిగితే భారత్ సమాధానం ఇలాగే ఉంటుందని మరోసారి హెచ్చరించారు.ఉగ్రవాదంపై పోరాటంలో భారత్ ఐక్యంగా ఉంది. పహల్గామ్ దాడి తూటాలు 140 కోట్ల మంది భారతీయుల గుండెల్లో గుచ్చుకున్నాయి. మేం ఉగ్రవాదపు గుండెల్లోనే దెబ్బకొట్టాం'అని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు.భారత్‌ను ఎప్పటికీ తలదించుకోనివ్వనుపాకిస్తాన్ మన వైపు వచ్చినప్పుడల్లా భారత్‌దే గెలుపు అని ఇది పాత భారత్ కాదని ఇది నయా భారత్ అంటూ ప్రధాని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు. భారత్‌ను ఎప్పటికి తలదించుకోనివ్వను'అని ప్రధాని నరేంద్రమోడీ సంచలన వ్యాఖ్యలు చేశారు. శత్రువులను ఎలా మట్టుబెట్టాలో ఇప్పుడు మన సైన్యమే డిసైడ్ చేస్తుంది అని ప్రధాని చెప్పుకొచ్చారు. పాక్ కుట్రల్ని ప్రపంచమంతా తెలిపేందుకు మన ఎంపీలు బయల్దేరినట్లు తెలిపారు. పాక్ నిజస్వరూపాన్ని ప్రపంచానికి చూపిద్దామని చెప్పుకొచ్చారు. ఆపరేషన్ సిందూర్ న్యాయానికి కొత్త రూపం అని ఈ ఆపరేషన్ ఆక్రోశం కాదని సమర్థ భారత రౌద్ర రూపంగా ప్రధాని నరేంద్రమోడీ అభివర్ణించారు.



## రేవంత్ పనైపోయింది

మన సాక్షి గొంతుక డెస్క్ లొట్టపీసు కేసులతో సీఎం రేవంత్ చేసేది ఏమీ లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. .తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. బ్యారేజ్‌లో రెండు పగుళ్లు వస్తే ఏదో అయినట్లు చేస్తున్నారు. టైమ్ పాస్ కోసమే కమిషన్ నోటీసులు పంపింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు నోటీసులు అందాయో? లేదో? తెలియదు. కాళేశ్వరం విషయంలో నిజం నిలకడగా తేలుతుంది.మిస్ వరల్డ్ ఫ్లెక్సీలో రేవంత్ రెడ్డి ,బట్టి విక్రమార్క, జూపల్లి కృష్ణారావు ఫొటోలు ఉన్నాయి. వీరిలో ఎవరు మిస్ వరల్డో అర్థం కావడం లేదు. కమిషన్లు దండుకోవడమే ఈ ప్రభుత్వం పనిగా పెట్టుకుంది.కేసీఆర్ వరంగల్‌కు కదలగానే ఈ ప్రభుత్వానికి భయం పట్టుకుంది. అందుకే కమిషన్ నోటీసుల పేరుతో డైవర్ట్ పాలిటిక్స్ చేసేందుకు సిద్ధమయ్యారు.కాళేశ్వరం ప్రాజెక్టు గురించి నిజం నిలకడగా తెలుస్తుంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనైపోయింది. లొట్టపీసు కేసులతో ఏం కాదు. కోటిమంది మహిళలను కోటీశ్వరలను చేస్తామని అంటున్నారు. అవి అలవికాని హామీలు. ప్రతిపక్షంలో ఉంటూ రేవంత్ నిద్ర పట్టకుండా చేస్తున్నాం. ఇచ్చిన హామీల్ని అమలు చేయాలని నిలదీస్తున్నాం' అని అన్నారు



## ఏడాదిలోనే రాష్ట్రం అతలాకుతలమైంది



మన సాక్షి గొంతుక డెస్క్ వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు ఏడాది పాలనలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా తయారైందని అన్నారు.వైసీపీ ఐదేళ్ల పాలనలో 3.32 లక్షల కోట్లు అప్పులు చేస్తే.. చంద్రబాబు ఏడాది పాలనకే 1.37లక్షల కోట్లు అప్పులు చేశారని విమర్శించారు. ఐదేళ్లలో చెయ్యాల్సిన అప్పుల్లో 40శాతం ఏడాదిలోనే చేసేసి చంద్రబాబు అప్పుల సామ్రాట్ అయ్యారని అన్నారు. తెచ్చిన అప్పులన్నీ రాష్ట్ర ఖజానాకు రావడం లేదు.. చంద్రబాబు అండ్ కో జేబుల్లోకి వెళ్తుంది. ఏపీఎండీసీను శాశ్వతంగా అప్పుల్లోకి నెట్టేసి అంధకారం చేస్తున్నారు. ప్రభుత్వ మైన్స్ ను ప్రైవేట్ పరం చేస్తున్నారు. ఇది చాలా దారుణం అని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## నేను ఎలాంటి తప్పు చేయలేదు



మన సాక్షి గొంతుక డెస్క్ కోడ్ ఉల్లంఘించారంటూ తనపై పోలీసులు చేసిన ఆరోపణలు అవాస్తవాలని, తానేం తప్పు చేయలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోర్టుకు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కోడ్ ఉల్లంఘించారని గతంలో నమోదైన కేసులో గురువారం రేవంత్ రెడ్డి నాంపల్లి మనోరంజన్ కోర్టుకు హాజరయ్యారు.గురువారం కోర్టుకు హాజరైన రేవంత్ రెడ్డి తాను ఎలాంటి తప్పు చేయలేదని పోలీసులు చెబుతున్నవి అవాస్తవాలని ఆయన చెప్పారు.

## హైదరాబాద్‌కు 2,000 ఎలక్ట్రిక్ బస్సులు




మన సాక్షి గొంతుక డెస్క్ దరాబాద్ నగర ప్రజలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పర్యావరణ హిత ప్రజారవాణాను ప్రోత్సహించే దిశగా చేపట్టిన పిఎం ఈ-డ్రైవ్ పథకం కింద నగరానికి 2 వేల ఎలక్ట్రిక్ బస్సులను కేటాయించినట్లు కేంద్ర భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ గురువారం ప్రకటించింది.

## పేదలకు 48 గంటల్లో రుణాల మంజూరు.. స్త్రీనిధి మొబైల్ యాప్ లాంచ్..!

మన సాక్షి గొంతుక డెస్క్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పేద మహిళల జీవితాల్లో అభివృద్ధిని తీసుకొచ్చే దిశగా ఒక కీలక అడుగు పడింది. విజయవాడలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్త్రీనిధి, యూనియన్ బ్యాంక్ సంయుక్తంగా రూపొందించిన స్త్రీనిధి మొబైల్ యాప్ ను లాంచ్ చేశారు

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# జనవాసంలో ప్రమాదకరంగా 11 కెవి కరెంటు లైన్

## విద్యుత్ ప్రమాదంలో ఒకరు మృతి

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం ,గోపాల్ నగర్ గ్రామంలో11 కెవి విద్యుత్ ప్రమాదంలో ముషీరాబాద్ కు చెందిన ఎండి అసాద్ మృతి చెందాడు. ఇంటి పైన ట్యాంక్





లో నీళ్లు ఉన్నాయా లేవా అని చూడడానికి వెళ్లి విద్యుత్ కరెంటు వైర్లు తాకి అతను అక్కడికక్కడే చనిపోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పంచనమ నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం కు తరలించారు. 11 కెవి విద్యుత్తు లైను ప్రమాదకరంగా ఉందని గత కొన్ని సంవత్సరాలుగా విద్యుత్ అధికారులకు ప్రజా ప్రతినిధులకు గోపాల్ నగర్ గ్రామ నిరుపేద ప్రజలు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకున్న నాధుడు లేకపోయాడు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేకు ఎన్నో వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది నేడు ప్రజా పాలన కూడా దరఖాస్తులు ఇవ్వగా దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఈ విద్యుత్తు లైను తొలగించాలి అంటే మూడు లక్షల 22 వేల రూపాయలు డబ్బులు ఖర్చు అవుతుందని గతంలో ఇష్టమేంట్ స్టేట్మెంట్ విద్యుత్ అధికారులు ఇచ్చారు. అంత డబ్బులను ఇచ్చుకునే పరిస్థితిలో ఇక్కడి కాలనీవాసులు లేరు. అంత డబ్బు కట్టలేక కరెంటుతో భయపడుతూ జీవనం కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు, స్పందించి ఇట్టి ప్రమాదకరమైన విద్యుత్తు లైను ఇక్కడి నుంచి తొలగించి ప్రజల ప్రాణాలను కాపాడాలని వారు కోరారు.

# కొండగట్టులో పకడ్బందీ

## ఏర్పాట్లు..భక్తులకు సకల సౌకర్యాలు



మన సాక్షి గొంతుక/మల్యాల పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా అదికారులంతా సమన్వయంతో పనిచేయాలి..ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.ఆధ్యాత్మికత వెల్లువిరియాలి.ప్రశాంతంగా పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు సాగేలా సహకరించాలి.హనుమాన్ పెద్ద జయంతి సందర్భంగా కొండగట్టులో ఏర్పాట్ల పర్యవేక్షణ..భక్తుల రద్దీ..ఏర్పాట్ల విషయంలో అధికారులకు కీలక సూచనలు..అర్ధరాత్రి వరకు కొండగట్టు లోనే జిల్లా కలెక్టర్..ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు. కొండగట్టు అంజనేయ స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట్ కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో పెద్ద హనుమన్ జయంతినీ పురస్కరించుకొని బుధవారం అర్ధరాత్రి వరకు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పర్యవేక్షించారు.ఆంజనేయ స్వామి దేవస్థానంలో పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా భక్తుల భారీ రద్దీ నేపథ్యంలో, వారికి ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించే ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ స్వయంగా ఆలయాన్ని సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూసేందుకు అన్ని ఏర్పాట్లను సమీక్షిస్తూ, సంబంధిత అధికారులకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు.భక్తుల రద్దీతో నేపథ్యంలో అర్ధరాత్రి వరకు కలెక్టర్ అక్కడే ఉండి ఏర్పాట్లను తనిఖీ చేశారు. తాగునీటి కేంద్రాలు, వైద్య శిబిరాలు, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు క్యూ లైన్ లో ఎప్పటికప్పుడు త్వర త్వరగా వెళ్లేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.. పోలీస్ అధికారులు సిబ్బంది ట్రాఫిక్ నియంత్రణతో పాటు ఆలయంలో భక్తుల భద్రత కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. కొండగట్టుకు వచ్చే భక్తులకు ఆధ్యాత్మికత వెల్లువిరిసేలా స్వామివారి దర్శనం..సకల సౌకర్యాలు కల్పించాలని అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ భక్తుల సౌకర్యార్థం కోనేరులోని నీటిని ప్రతి మూడు గంటలకు ఒకసారి శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని పేర్కొన్నారు. మెరుగైన సేవలందించడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని పేర్కొన్నారు. కొండగట్టులో అద్భుతంగా స్వామివారి దర్శనం జరిగిందనే అనుభూతి భక్తుల్లో కలిగించాలని సూచించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు ట్రాఫిక్ నియంత్రణతో పాటు ఆలయంలో భక్తుల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఆధ్యాత్మిక భావం ఉట్టిపడేలా హనుమాన్ పెద్ద జయంతి భక్తులు అత్యంత వైభవంగా జరుపుకునేలా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.అందుకోసం అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని పేర్కొన్నారు. పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా చూడాలని, ఇందుకు ప్రతి ఒక్క అధికారి, సిబ్బంది కలిసికట్టుగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ డీఎస్పీ దుర్కేటి రఘు చందర్ మరియు డిపిఓ మదన్ మోహన్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### కారు దిగి-చెయ్యి పట్టుకున్న నాయకులకు

## ఎలాంటి అవకాశాలు ఇవ్వద్దు

### కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తొర్ర విష్ణు



మే 22 మన సాక్షి గొంతుకఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు తొర్ర విష్ణు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకే పార్టీ పదవులైన,నామినేటెడ్ పోస్టులైన ఇవ్వాలని పీసీసీ, డీసీసీ పెద్దలకు విజ్ఞప్తి చేశారు, అధికారంలో కి రాగానే వివిధ పార్టీల నుంచి వచ్చిన నాయకులకు,కార్యకర్తలకు ఎలాంటి పదవులు ఇవ్వొద్దు అని అన్నారు,2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి కాకుండా వేరే అభ్యర్థుల విజయం కోసం ఎన్నికల ప్రచారం చేసిన వారికి,2020 తరువాత పార్టీలో చేరిన వారికి మరియు బిఆర్ఎస్ పార్టీలో ఉండి అక్కడ పదవులు అనుభవించి కాంగ్రెస్ పార్టీని అప్పటి ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్,ప్రస్తుత ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ని కూడా విమర్శించిన నాయకులు,నేతలు కూడా ఈరోజు అధికారంలోకి రాగానే కారు దిగి చెయ్యి పట్టుకున్న నేతలకు ఎలాంటి పదవులు ఇవ్వొద్దు అని కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడానికి జెండా మోసి జైకొట్టిన కార్యకర్తలకు పెద్ద పీట వేయాలని కోరారు,డబ్బులు ఉన్న నాయకుడు వద్దు పార్టీ కోసం ప్రాణం ఇచ్చే నాయకునికి పగ్గాలు అప్పగించాలని అధిష్ఠానాన్ని కోరారు,

## రెండు నెలలుగా తెరుచుకొని పశువైద్యశాల

### మూగజీవులకు దిక్కెవరు బీజేవైఎం జిల్లా కార్యదర్శి దయ్యాల కుమారస్వామి





మే 22 మన సాక్షి గొంతుకయాదాద్రి భువనగిరి జిల్లాఆత్మకూరు(ఎం)మండలం పారుపల్లి గ్రామంలో పశు వైద్యశాల రెండు నెలలుగా తెరచుకోవట్లేదని బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి మాట్లాడుతూ అక్కడ పశు వైద్యశాల ఉన్న వెటర్నరీ డాక్టర్ లేక రెండు నెలలు మూగజీవాలకు పశువులకు ఏదైనా సమస్య వస్తే ప్రవేట్ డాక్టర్లనే సంప్రదించవలసి వస్తుంది,సమయానికి వెటర్నరీ డాక్టర్ రాక పశువుల ప్రాణాలు పోతున్నాయి,రైతన్నలు తీవ్రంగా నష్టపోవడం జరుగుతుంది,ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి వెంటనే సమస్య పరిష్కరించే విధంగా సంబంధిత డాక్టర్ తో మాట్లాడి స్థానికంగా ఉండే విధంగా రైతులకు న్యాయం చేస్తారని ఆశిస్తున్నాము,



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక చేయూత

మే 22 మన సాక్షి గొంతుకఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ఇందిర నగర్ కాలనీ వాసి అయిన కదిరే ఎల్లస్వామి తల్లి,కదిరే గౌరమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది,వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించడం జరిగింది,అనంతరం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య స్ఫూర్తితో వారి కుటుంబానికి తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ 5000-/ రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు యాస లక్ష్మారెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి,డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు పోతగాని మల్లేష్,ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు కూరెళ్ళ అనిల్ నాయకులు పంజాల నర్సయ్య,రంగ స్వామి,ఉగ్గె నరేష్ ,వేముల నరసింహ రావు,ఎండి జహంగీర్,గట్టు శేఖర్,ఇంజమూరి నరసింహ,బూడిద రామకృష్ణ, బద్దుల వెంకన్న,కొంగరి విద్యాసాగర్,గట్టు ఎల్లయ్య, గట్టు పరుషరాములు తదితరులు పాల్గొన్నారు,

## అట్టహసంగా పసుపులేటి హావిస బ్రాహ్మణి జన్మదిన వేడుకలు..




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక మే 22 హైదరాబాద్ శ్రీ విజయ సేవ సమితి గురువారం నాడు హవిస బ్రాహ్మణి జన్మదిన వేడుకలు తన తండ్రి పసుపులేటి పవన్ కుమార్ అభిమానులు ప్రజలకి నిరాశ్రయులకి అందరికి కేక్ కట్ చేసి పండ్లు స్వీట్లు పంచారు. శ్రీ విజయ సేవ సమితి డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ హవిస బ్రాహ్మణి తన తండ్రి పసుపులేటి పవన్ కుమార్ ఏదరికో పేద ప్రజలకి ఇంటి పెద్దా కొడుకుగా వారికీ అన్ని విధాలుగా సహాయాలు చేస్తూ గత 44 సంవత్సరాలు నుండి పసుపులేటి సరస్వతమ్మ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్టు ని స్థాపించి కడప జిల్లా ప్రజల ఆరాధ్య దేవుడిగా పూజిస్తారు ఎవ్వరికి ఏ సహాయం అవసరం వచ్చినా ఈ ఇంటి తలుపు తట్టితే అంత మంచి జరుగుతుంది అని నమ్ముతారు అంతే కాదు ఇతను చేసే పుణ్య కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు అక్కడ ప్రజలు చరిత్రలు చరిత్రలుగా చెప్పుకుంటారు హవిస బ్రాహ్మణి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషం గా ఉండాలని ఇలాంటి పుట్టినరోజులు మరి ఎన్నో జరుపుకోవాలని ఆ భగవంతుణ్ని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము నాన్న గారి లాగానే హవిస బ్రాహ్మణి కూడా ప్రజలకి సేవ చేయాలనీ మేము ఆ దేవా దేవుడిని కోరుకుంటున్నాము ఈ కార్యక్రమం లో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పసుపులేటి శ్రీనివాసులు షేక్ అలీ శామీర్ బాషా బి సురేంద్ర చిన్న వీరయ్య రియాజ్ శ్రీనివాసులు సమీర్ శ్రీనివాసులు రెడ్డి పసుపులేటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ

### కార్యక్రమంలో... కావలి దశరథ

### ఇందిరమ్మ ఇల్లు పేదవాడి కళ్ళల్లో ఆనందం

మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో... తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వ పాలనలో అర్హులైన ప్రతి పేదవారికి సొంత ఇంటి కల నెరవేరుస్తూ ముఖ్యమంత్రి నేతృత్వంలో కిచ్చన్న లక్ష్మారెడ్డి సహకారంతో...



పెద్దపులి నాగారం గ్రామంలో.. మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కావలి దశరథ.. ఆధ్వర్యంలో.. అలాగే ఇందిరమ్మ కమిటీ సభ్యులు... గణపురం రాజు. ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, వైస్ ప్రెసిడెంట్ ఎండి అన్వర్ ఖాన్, తాహెరా బేగం, గాజులపల్లి నరసింహ తో కలిసి లబ్ధిదారులకు గృహ నిర్మాణ మంజూరు పత్రాలను అందజేసి మరియు భూమి పూజ చేసి ఇంటి నిర్మాణం కోసం ముగ్గు పోయించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో కొత్తపల్లి సిద్ధులు గౌడ్ మాజీ వార్డ్ సభ్యులు, మహమ్మద్ సాకేర్ ఖాన్, మహమ్మద్ అబ్బాస్ ఖాన్, షేక్ పైసల్, షేక్ రషీద్ మరియు కావలి శ్రీశైలం గ్రామపంచాయతీ కార్యదర్శి రామకృష్ణారెడ్డి ఈకార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## అంజన్న జయంతికి భారీగా తరలివచ్చిన భక్తజనం



మన సాక్షి గొంతుక /మల్యాల ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. భారీగా హనుమాన్ భక్తుల రాకతో కొండగట్టు జై హనుమాన్ జై శ్రీరామ్ నామస్మరణతో మారుమోగుతుంది. గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా తెల్లవారుజామున స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భద్రాచల ఆలయం నుండి వచ్చిన పట్టు వస్త్రాలతో పాటు పూలు పండ్ల తో అలంకరించారు. ముడుపులతో కొండకు చేరుకున్న హనుమాన్ మాలధారులు మాల విరమణ మండపంలో దీక్ష విరమణ అనంతరం స్వామి వారి దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు. పెద్ద ఎత్తున వస్తున్న భక్తులు మరోవైపు వర్షం పడే అవకాశం ఉన్న నేపథ్యంలో శానిటేషన్ సమస్యలు తలెత్తకుండా అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు.ఉదయం ద్రావిడ ప్రబంధ పారాయణం అనంతరం 9 గంటలకు హనసం, శ్రీ వెంకటేశ్వర స్వామి పంచామృత అభిషేకం, సహస్ర నాగవల్లి, అర్చన తర్వాత 10 గంటలకు తులసి దళాలతో ప్రత్యేక పూజ, పూర్ణాహుతి, స్నపన తిరుమంజనం, ఊయల సేవ చేయనున్నారు. సాయంత్రం విష్ణు సహస్రనామ పారాయణం, అమ్మవారికి కుంకుమార్చన చేసిన తర్వాత ఆలయంలో సహస్ర దీపాలంకరణ తదనంతరం స్వామివారికి గరుడసేవ తో పాటు ఇతర పూజా కార్యక్రమాలు చేయనున్నట్లు అర్చకులు తెలిపారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 23 మే 2025

# హిందూ ఐక్యత శక్తి యాత్రలో పాల్గొన్న శ్రీరాములు అందెల

అక్రమంగా నివాసం ఉంటున్న రోహింగ్యాలను తరిమికొట్టేందుకు ప్రతి ఒక్క హిందువు సిద్ధంగా ఉండాలి – శ్రీరాములు అందెల





మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని మామిడిపల్లి గ్రామంలో శ్రీ పంచముఖి హనుమాన్ వ్యాయామశాల కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించినటువంటి హిందూ ఐక్యత శక్తి యాత్ర కు ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు హాజరై హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం ఆంజనేయస్వామి విగ్రహానికి మహా హారతి ఇచ్చి కాషాయ జెండాను ఊపి యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ ధైర్యం, భక్తి, నిజాయితీ, జ్ఞానం, ఆరాధన, సేవ లాంటి లక్షణాలు ఆంజనేయస్వామి లో కనిపిస్తాయని...అలాంటి వీరుడు మనందరికీ ఆదర్శమని అన్నారు. నేడు మన భారతదేశం మీద, హిందూ ధర్మం మీద, మన సంస్కృతి, సాంప్రదాయాల మీద, మన దేవాలయాల మీద, అనేక దాడులు నిరంతరం జరుగుతున్నాయని, అలాంటి దుష్టశక్తులను ఎదుర్కోవడానికి హిందూ ధర్మ పరిరక్షణకు మనందరం సంఘటితం కావాలని.. ఆ హనుమంతుడు మనందరికీ శక్తిని ఇవ్వాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు. అలాగే మహేశ్వరం నియోజకవర్గంలో అక్రమంగా నివాసముంటున్న రోహింగ్యాల వల్ల అటు దేశానికి, ఇటు హిందూ ధర్మానికి ప్రమాదం పొంచి ఉందని..ప్రశాంతంగా జీవిస్తున్న హిందువుల పైన దాడి జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయని కావున హిందువులంతా సంఘటితమై ఈ రోహింగ్యాలను తరిమికొట్టేందుకు సిద్ధంగా ఉండాలని హిందూ బంధువులందరికీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్, వివిధ క్షేత్రాల నాయకులు, హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు పెద్దవాడి కళ్లలో ఆనందం .

కొలనుగూడ లో మోదటి జాబిత లో 11 మంది కి ఇందారమ్మ ఇల్లు...



మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం కొలనుగూడా గ్రామంలోతెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పాలనలో అర్హులైన ప్రతి పేదవారికి సొంతింటి కల నెరవేరుస్తున్న ముఖ్యమంత్రి నేతృత్వంలో కిచ్చన్న లక్ష్మారెడ్డి సహకారంతో కొలనుగూడ గ్రామంలో అత్యధిక ఇండ్లు మంజూరు కావడం జరిగింది ఈరోజు గ్రామంలో ప్రభుత్వం ద్వారా ఇండ్లు మంజూరైన 11 మంది లబ్ధిదారులకు గృహ నిర్మాణ మంజూరు పత్రాన్ని అందజేసి మరియు భూమి పూజ చేసి ఇంటి నిర్మాణం కోసం ముగ్గు పోయించడం జరిగింది గ్రామా అధ్యక్షులు బండ వేణుగోపాల్ కృష్ణ ఆద్వర్యంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామ అధ్యక్షుడు బండ వేణుగోపాల కృష్ణ గ్రామ ఉపాధ్యాయ వేల్పుల చంద్రశేఖర్ యాదవ్ ఒకటో నంబర్ వార్డు సభ్యుడు యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బండ మహేంద్ర సలీం ఆదాల భాస్కర్ అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ బండ రాజు మాట్లాడుతూ పేదవాడి సంక్షేమం కోరే ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వం అని గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో రెండుపడకల గది ఒక్కటి గూడా ఇవ్వలేదు అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.



# పెదవాడికి అండగా ఇందారమ్మ ఇల్లు

మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం గుమ్మడవెల్లి గ్రామంలో....తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పాలనలో అర్హులైన ప్రతి పేదవారికి సొంతింటి కల నెరవేరుస్తున్న ముఖ్యమంత్రి నేతృత్వంలో కిచ్చన్న లక్ష్మారెడ్డి సహకారంతో గుమ్మడవెల్లి గ్రామంలో అత్యధిక ఇండ్లు మంజూరు కావడం జరిగింది ఈరోజు గ్రామంలో ప్రభుత్వం ద్వారా ఇండ్లు మంజూరైన 41 మంది లబ్ధిదారులకు గృహ నిర్మాణ మంజూరు పత్రాన్ని అందజేసి మరియు భూమి పూజ చేసి ఇంటి నిర్మాణం కోసం ముగ్గు పోయించడం జరిగింది కార్యదర్శి పోల్కం శ్రీశైలం ఆద్వర్యంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, ఉండెల బాబురావు,సబావట్ గణేష్ నాయక్,ఏకుల మహేందర్ కురుమ అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు యెకుల మహేందర్ కురుమ మాట్లాడుతూ పేదవాడి సంక్షేమం కోరే ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వం అని గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో రెండుపడకల గది ఒక్కటి గూడా ఇవ్వలేదు అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్ళ నవీన్, గౌని కుమార్,దినేష్, తాళ్ళ వెంకటేష్, యాదగిరి, కొంపల్లి కుమార్,అజులా పురం పాండుగౌడ్,కమాటి గోపాల్,తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ రాజ్యం తోనే పేదోడి కల నెరవేరుతుంది

మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీ రావిరాల గ్రామంలో పేదోడి సొంతింటి కల నెరవేర్చందుకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. తుక్కుగూడ మున్సిపాలిటీ రావిరాల గ్రామంలో మూడో వార్డులోని ఇందిరమ్మ ఇండ్లు మంజీర అయినా లబ్ధిదారుల ఇంటి నిర్మాణానికి మార్కింగ్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోధ పాండురంగ రెడ్డి, మునగని రాజు, కోటగాళ్ల రాజ్ కుమార్, కోటగళ్ల రంజిత్ కుమార్,బాలరాజ్, రామస్వామి,అర్జున్, స్వామి, మధుకర్, వార్డు ఆఫీసర్లు అశోక్,మల్లేష్ మనోహర్, వినయ్ పాల్గొన్నారు

## పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే









మన సాక్షి గొంతుక /మల్యాల రాష్ట్రంలోని లోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయ స్వామి పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని కొండగట్టు ఆంజనేయ స్వామివారిని దర్శనం చేసుకొని అనంతరం ఆలయ పరిసరాలను ఏర్పాట్లను పర్యవేక్షించిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం. పెద్ద హనుమాన్ జయంతి సదర్భంగా సర్గీయ పొన్నం సత్తయ్య గౌడ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే . ఈ కార్యక్రమంలో కొండగట్టు ఆలయ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్, మాజీ ఎంపీపీ దారం ఆదిరెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి, రాజనర్సింగరావు, కంచర్ల లక్ష్మణ చారి, సంత ప్రకాష్ రెడ్డి, నేరెళ్ల సతీష్ రెడ్డి, కోరేపు వెంకటేష్, కంటే అరుణ్, కిషన్ రెడ్డి, కటకం వినయ్, కొట్టేపల్లి బాబు, చిరుత మారుతి, తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న దేప సురేఖభాస్కర్ రెడ్డి దంపతులు



మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణ పురం డివిజన్ లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా ఉత్సవాల్లో పాల్గొని మాలధారణ మరియు ప్రత్యేక పూజలు నిర్వహించిన రామకృష్ణ పురం డివిజన్ మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దేప సురేఖభాస్కర్ రెడ్డి – ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు లిచిలుక ఉపేందర్ రెడ్డి రామకృష్ణ పురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కార్పొరేటర్ పున్న నిర్మల గణేష్ గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ తలాటి రమేష్ నేత ఖిల్లా మైసమ్మ దేవాలయం చైర్మన్ సురేష్ మరియు పాలకవర్గ సభ్యులు బొడ్డుపల్లి మహేందర్ సుజాత రెడ్డి, శ్రీమన్నారాయణ, జ్ఞానేశ్వర్ యాదవ్, శేఖర్ ముదిరాజ్, పెద్ద వూర సైదులు,శ్రావణ కురుమ శ్రీధర్, శ్రీనాథ విప్లవ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు



# అంజన్న ను దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీను



మన సాక్షి గొంతుక/మల్యాల మల్యాల మండలం ముత్యంపేట,కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని పెద్ద హనుమాన్ జయంతి ని పురస్కరించుకొని గురు వారం వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి దర్శనం అనంతరం అర్చకులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ స్థానాచార్యులు కపిందర్, ఉప ప్రధానార్చకులు చిరంజీవి, జితేందర్, ఆలయ సూపర్డెంట్లు సునీల్, హరి హర నాథ్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

మే 22 మన సాక్షి గొంతుకఆత్మకూర్(ఎం)లింగరాజుపల్లి గ్రామంలో శ్రీఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలను ఆంజనేయ స్వామి మాలదారులు,భక్తులు శ్రీఆంజనేయ స్వామికి పాలాభిషేకం ఆకుపూజా చేసి హోమం కాల్చి ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా వైయస్సార్ ఫౌండేషన్ అధినేత ఎర్ర సోమిరెడ్డి భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు,ప్రజలందరికి హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు,శ్రీఆంజనేయ స్వామి మాలదారులకు మాల ధరించిన నుండి నేటి వరకు స్వాములకు బిక్ష ఏర్పాటు చేసిన మెట్టు వెంకట్ రెడ్డిని,ఎర్ర సోమిరెడ్డిని ఘనంగా సన్మానించిన స్వాములు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కులు చెల్లించుకున్నారు,ఈ కార్యక్రమంలో ఎర్ర నవీన్ రెడ్డి, ఆంజనేయ స్వామి మాలదారులు భక్తులు తదితరులు పాల్గొన్నారు,